క్లుప్తంగా

జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓగా సరిత



జనగామ: జిల్లా పరిషత్ ఇన్‌చార్జ్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారిగా సరితకు బాధ్యతలను అప్పగిస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న సీఈఓ అనిల్ కుమార్ బదిలీ కావడంతో డిప్యూటీ సీఈఓగా ఉన్న సరితకు అదనపు బాధ్యతలను అప్పగించారు.

జెడ్పీ సీఈఓకు వీడ్కోలు



ఇటీవల హైదరాబాద్ టీజీఐఆర్‌కు బదిలీ అయిన జిల్లా పరిషత్ సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీఓ అనిల్‌కుమార్‌ను బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జెడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

నామినేషన్‌కు తరలిన పద్మశాలీలు



బచ్చన్నపేట/చిల్పూరు: సిద్దిపేట జిల్లాకు చెందిన బుర్ర మల్లేశం పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆయనకు మద్దతు తెలిపేందుకు బచ్చన్నపేట, చిల్పూరు మండలాలకు చెందిన పద్మశాలీలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లేశం గెలుపు తథ్యమన్నారు. తరలివెళ్లిన వారిలో పద్మశాలీ సంఘం నాయకులు మంగళంపల్లి కృష్ణమూర్తి, మచ్చ నరేందర్, బేతి కృష్ణమూర్తి, గుండా కేశవులు, బత్తుల రాజన్‌బాబు, పేరాల రాజమౌళి, చంద్రమౌళి, పెద్దరాజు ఉన్నారు.

నివాళి



జనగామ రూరల్: మిదెపాక సుధాకర్ పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమైనదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. పట్టణ నాయకుడు మిద్దెపాక సుధాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ధర్మకంచ అంబేడ్కర్ కమిటీ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సుధాకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు బొట్ల శ్రీనివాస్, బూడిద గోపి, ఉపేందర్, బొట్ల శేఖర్, పూజారి ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉడుగుల కిష్టయ్య, మల్లిగారి రాజు, తిప్పారపు విజయ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నర్మెట: మండలకేంద్రానికి చెందిన బండి సిద్దులు గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధికి చికిత్స పొందుతున్నాడు. కాగా, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చికిత్స నిమిత్తం రూ.లక్ష ఎల్ఓసీని బాధితుడికి బుధవారం అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, చెవుల పరశురాములు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, కూకట్ల చంద్రమౌళి, చేర్యాల మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గొట్టె వెంకటయ్య (60) గుండె పోటుతో ఇటీవల మృతి చెందాడు. కాగా, ఆయన దశదినకర్మ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీబీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, కార్యదర్శి భూక్య జయరాం, గొల్లపల్లి కుమారస్వామి, నునావత్ రాజ్‌కుమార్, దేవులపల్లి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ధరావత్ లక్ష్మి, ఎసర్ల అంజయ్య, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, టౌన్ అధ్యక్షుడు ప్రజాపురం శ్రీధర్, కూకట్ల చంద్రమౌళి, వలబోజు శ్రీనివాస్, తీగుళ్ళ భూపతి రెడ్డి, బండి అశోక్ తదితరులు ఉన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

● సివిల్ రైట్స్‌డేలో తహసీల్దార్లు

కొడకండ్ల: ప్రాథమిక హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కోల చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, రవిందర్, అబ్దుల్లా, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కొడవటూర్‌లో..

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. మండలంలోని కొడవటూర్ గ్రామంలో దళిత కాలనీలో పంచాయతీ కార్యదర్శి బ్యాంగి రూపాచైతన్య అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో తహసీల్దార్ మాట్లాడారు. ఆర్ఐ శ్రీనివాస్‌రావు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌర హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు

దేవరుప్పుల: భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులకు ఎవరు విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలకు గురవుతారని తహసీల్దార్ ఐ.హుస్సేన్ అన్నారు. మండలంలోని కామారెడ్డిగూడెం దళితకాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా జీవనం కొనసాగిస్తూ సత్‌ప్రవర్తనతో సమాజ హితం కోరాలన్నారు.



కొడకండ్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రమోహన్

కులాలతో మానవ జీవనం ముడిపడిలేదని, ఇలాంటి క్రమంలోనే అణగారిన పౌరుల పరిరక్షణ కోసం కల్పించిన రాజ్యాంగ హక్కులను దుర్వినియోగం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు నవీన్ కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ, కాంగ్రెస్ నాయకుడు చింత వెంకన్న, పిచ్చయ్య, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొంతగట్టునాగారంలో..

తరిగొప్పుల: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ఎం.నాగేశ్వరచారి సూచించారు. మండలంలోని బొంతగట్టునాగారం సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌంటెక్క రాజు, ఏఈఓ మోతె ప్రశాంత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి ఒక్కరూ పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులకు భంగం కలిగించినా, చట్టాలను ఉల్లంఘించినా తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఐ రాజు, ఎంఆర్ఐ రవీందర్, పీహెచ్‌సీ డాక్టర్ జనార్దన్, ఈఓ సత్యనారాయణ, మేరీశా, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఏసీపీ భీమ్‌శర్మ

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ అన్నారు. స్థానిక ముదిరాజ్ కాలనీలో బుధవారం నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 32 వాహనాలను గుర్తించారు. అనంతరం కాలనీలో ఏసీపీ మాట్లాడుతూ.. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని, మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులు, బైక్ ఓనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. యువత, విద్యార్థులు వ్యసనాలకు గురికావద్దని, ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే అపరిచిత లింక్‌లు ఓపెన్ చేయవద్దని, ఎవ్వరికీ ఓటీపీలు చెప్పవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఘన్‌పూర్ సీఐ ముస్కు రాజు, జనగామ రూరల్ సీఐ ఎ.శ్రీనివాస్, ఎస్సైలు వినయ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

జనగామ: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య పుణ్యక్షేత్రం సరయూ నది లక్ష్మీఘాట్ సమీపంలో నదీ స్నానం చేస్తూ గల్లంతైన జిల్లా కేంద్రానికి చెందిన తాళ్లపల్లి తేజశ్రీ ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మూడు రోజులుగా బాలిక కోసం ఘాట్ వద్ద తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు క్షేమంగా తిరిగి రావాలని ఎదురు చూస్తున్నారు. కళ్లముందే గల్లంతైన కూతురును తలుచుకుంటూ తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో మునిగి పోయారు. ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి వారనాసి వరకు 300 కిలో మీటర్ల దూరంలో ఎటువంటి డ్యాంలు లేకపోవడంతో బాలిక ఆచూకీ ఆలస్యం జరుగుతున్నట్లు అక్కడి అధికారులు బీజేపీ నాయకులకు సమాచారం చేరవేశారు. బుధవారం ఆరు బోట్లలో రెస్క్యూ ఆపరేషన జరిగినట్లు చెప్పారు. తేజశ్రీ జాడ లేక పోవడంతో జిల్లా కేంద్రంలోని బంధువులు కూడా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

దేవరుప్పుల/చిల్పూరు/జఫర్‌గఢ్: తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ జిల్లా అధికారి జట్టి జయంతి అన్నారు. బుధవారం పలు మండలాల్లోని గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు గంటలోపు ఇచ్చే ముర్రుపాలు అత్యంత రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వడ్లకొండ సావిత్రి, దూలమ్మ, అనిత, సుజాత, మహిళ సాధికారక శక్తి కోఆర్డినేటర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



దేవరుప్పల: మాట్లాడుతున్న ఐసీడీఎస్ జిల్లా అధికారి జయంతి

సమాజసేవలో భాగస్వాములు కావాలి



జ్ఞాపికను అందజేస్తున్న జీపీ కార్యదర్శులు

తరిగొప్పుల: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ పొందిన పిదప ఉద్యోగ అనుభవంతో సమాజసేవలో భాగస్వాములు కావాలని డీఎల్‌పీఓ పార్థసారథి సూచించారు. బుధవారం స్థానిక రైతు వేదిక ఆవరణలో మండల పంచాయతీ అధికారి ఆగామిస్బా అలాం పదవీ విరమణ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీఓను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, సర్పంచ్‌లు ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శులు భూక్య లింగం, భాగ్యలక్ష్మి, రాజేందర్, మహేందర్, రవీందర్, అమరేందర్‌రెడ్డి, మమత, నవనీత, మాధవి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేయాలి



వార్షిక ప్రణాళిక బుక్‌ను అందజేస్తున్న అతిథులు

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్ సేవలను మరింతగా విస్తృతం చేయాలని క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా అంబటి కిషన్‌రాజ్, కార్యదర్శి నాయిని విజయ్, కోశాధికారి మామిడాల వెంకటేశ్వర్లు తదితర కార్యవర్గంతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ 31వ కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగిందని, 31 ఏళ్లుగా ఘన్‌పూర్ నియోజకవర్గంలో లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. క్లబ్ ఉపగవర్నర్ చంద్రశేఖర్‌ఆర్య, మాజీ గవర్నర్లు కేసీ జాన్‌బన్నీ, ఎం.రాజిరెడ్డి, క్లబ్ బాధ్యులు ఆమంచ మధుసూదన్, కరుణాకర్‌రెడ్డి, పి.వెంకటేశం, డాక్టర్ ఆర్‌డీ చారి, ఎండీ.దస్తగిరి, కొడ లక్ష్మీనారాయణ, ఎం.ఉపేందర్, తుమ్మనపల్లి కిరణ్, గట్టు రమేశ్ పాల్గొన్నారు.

చర్చిని కూల్చడం అమానుషం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ శివారులో 175 సర్వేనంబర్‌లో ఉన్న ఫెయిత్‌హోం మినిస్ట్రీస్ చర్చిని రెవెన్యూ అధికారులు కూల్చివేయడం అమానుషమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం గణేశ్ అన్నారు. మండలంలోని నమిలిగొండ శివారులో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు కూల్చివేసిన చర్చిని బీఆర్ఎస్ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని సర్వేనంబర్ 175లోని ప్రభుత్వ స్థలంలో 2010లో రేకుల షెడ్‌తో చర్చి నిర్మాణం చేసుకుని 15 ఏళ్ళుగా క్రైస్తవులు అందులో ప్రార్థనలు చేస్తున్నారన్నారు. చర్చికి 20 గుంటల భూమిని కేటాయించినట్లు గ్రామ పంచాయతీ తీర్మానంతో పాటు ఇంటినంబర్, విద్యుత్ మీటర్ కనెక్షన్ ఉందన్నారు. క్రైస్తవులు 15 సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రార్థనలు చేస్తుండగా ఉద్దేశ్యపూర్వకంగా రెవెన్యూ అధికారులు ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్చిని కూల్చడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్చికి స్థలం కేటాయించడంతో పాటు పునర్నిర్మాణం చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఘన్‌పూర్ మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, ఫాస్టర్ పిలిప్స్, నాయకులు గాదె రాజు, గుండె మల్లేష్, గాదె రఘు, వంశీ, ప్రణయ్, లద్దునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



కూల్చివేసిన చర్చిని పరిశీలిస్తున్న నాయకులు

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

దేవరుప్పుల: ఇసుక అక్రమ రవాణాకు ఎవరు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలకు గురవుతారని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని వాగు పరివాహక ప్రాంతం నుంచి హెలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న జోగు శ్రీకాంత్, కాసాని లింగస్వామి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

అభినందనీయం

బచ్చన్నపేట: ఎంపీఓగా, ఎంపీడీఓగా మండలానికి రఘురామకృష్ణ అందించిన సేవలు అభినందనీయమని పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు అన్నారు. ఎంపీడీఓ రఘురామకృష్ణ లింగాలఘణపురం మండలానికి బదిలీ కాగా కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.



రఘురామకృష్ణను సన్మానిస్తున్న అధికారులు

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది



తరిగొప్పుల: మల్లయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న ఉపాధ్యాయులు

తరిగొప్పుల: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, గౌరవంగా పదవీ విరమణ పొందడం గొప్ప అదృష్టమని హెచ్ఎం బానోత్ రవీందర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తీగల సిద్ధి మల్లయ్య ఉద్యోగ విరమణ, ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవీ విరమణ పొందడం సంతోషించ విషయమని అన్నారు. ఎంఎన్ఓ జానకి, ఉపాధ్యాయులు విజయ, యూసఫ్, శ్రీనివాస్, నాగరాణి, కవిత, అజహర్ సుల్తానా, సుమలత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సన్మానం

జనగామ రూరల్: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి టీచర్ కురుమెళ్ల ఇందుమతి ఎంతో కృషి చేశారని ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు అన్నారు. జనగామ మండలం పసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం పి.సోమనర్సయ్య అధ్యక్షతన ఇందుమతి- బెలిదె కృష్ణమూర్తి పదవీ విరమణ కార్యక్రమంలో వారికి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. దివాకర్‌రెడ్డి, కె.సురేందర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, మాధవి ఉన్నారు.

విద్యాప్రమాణాలు పెంపొందించాలి

రఘునాథపల్లి: విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు పని చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ఉపేంద్రం సూచించారు. నాస్ పరీక్షలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హెచ్ఎస్ టీజీఎంఎస్, కేజీబీవీ యూపీఎస్ గణిత ఉపాధ్యాయులకు బుధవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్‌లో నేషనల్ ఆచీవ్‌మెంట్ సర్వే దేశవ్యాప్తంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు.. విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలని, అందుకు పలు సలహాలు, సూచనలు అందించారు.



మాట్లాడుతున్న ఉపేందర్

కార్యక్రమంలో ఆర్పీలు రవీందర్‌రెడ్డి, రవీందర్, సీఆర్‌పీ కనుకయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్యే దృష్టికి రుణమాఫీ సమస్యలు

లింగాలఘణపురం: జనగామలోని యూనియన్ బ్యాంకులో 371 మంది రైతుల రుణాలు మాఫీ కాకపోవడంపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతో మాట్లాడి యూనియన్ బ్యాంక్ ఏజీఎం శ్రీరామ్, డీఏఓ వినోద్‌కుమార్‌లను బ్యాంక్‌కు పంపించి రుణమాఫీ రైతుల జాబితాను తీసుకుని మాఫీ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లిన వారిలో నాయకులు నాగేందర్, రాజు, మాజీ ఎంపీటీసీ సిద్దు, నాగరాజు, రాంచందర్ తదితరులు ఉన్నారు.

జీవాలకు టీకాలు వేయించాలి

చిల్పూరు: గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి వస్తున్నందున యజమానులు వాటికి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి మూడిక అనేష్ అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో బుధవారం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఆయన వేశారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

జనగామ: పట్టణంలోని ఏబీవీ జూనియర్ కళాశాల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పట్టుకోగా, ఒకరు పరారీలో ఉన్నట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. బుధవారం సీఐ మాట్లాడుతూ.. సాయంత్రం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించే క్రమంలో జనగామకు చెందిన నోముల మనోత్ర, వేముల అక్షిత్‌లు అనుమానాస్పదంగా కనిపించారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని ఇద్దరు పంచుల సమక్షంలో విచారించగా, రూ.2వేల విలువ చేసే 100 గ్రాముల గంజాయి దొరికిందన్నారు. ఇద్దరితో ఉన్న నాగులకుంటకు చెందిన మూడో నేరస్థుడు దేవరాయ అనిల్ పరారీలో ఉన్నాడన్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ తెలిపారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

జనగామ: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన విజయలక్ష్మి బుధవారం కోతుల దాడిలో గాయపడింది. ఇంటి ఆవరణలో పని చేసుకుంటున్న మహిళపై కోతుల గుంపు దాడి చేశాయి. సమీపంలో ఉన్న వ్యక్తులు స్పందించడంతో ప్రమాదం తప్పింది. మహిళను వెంటనే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. మున్సిపల్ అధికారులు స్పందించి కోతుల బాధ నుంచి విముక్తి కలిగించాలని ప్రజలు కోరారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

రఘునాథపల్లి: కోమల్ల శివారు చింతలగూడెం గ్రామానికి చెందిన కొరిపల్లి బుచ్చిరెడ్డి (80) ప్రమాదవశాత్తు కిందపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చింతలగూడెం గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి గత నెల 28న బాత్ రూంనకు వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో తలకు గాయం కాగా వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

వేలం ఆదాయం రూ.30,185

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పాత ఇనుప సామగ్రి, ఇతర స్క్రాప్ వస్తువులను బహిరంగ వేలం ద్వారా కిలో చొప్పున విక్రయించగా రూ.30,185 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం దేవస్థానం కార్యాలయంలో పాత ఇనుప సామగ్రి, ఇతర స్క్రాప్ వస్తువులకు బహిరంగ వేలం నిర్వహించారు. బహిరంగ వేలంలో పాత ఇనుప సామాను కిలో రూ.30 చొప్పున 10 క్వింటాల 52 కేజీలకు రూ.30,153, ప్లాస్టిక్ సామాను కిలో రూ.4 చొప్పున 5కేజీలు రూ.32 బహిరంగ వేలం ద్వారా పాలకుర్తి మండలం దుబ్బతండాకు చెందిన గుగులోత్ రాములు రూ. 30,185 కు కొనుగోలు చేసినట్లు ఈఓ తెలిపారు. వేలంలో కొడవటూరు ఈఓ వంశీ, పాటదారులు , అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం

పాలకుర్తి: మండలంలోని మంచుప్పుల గ్రామంలో అనారోగ్యంతో పెయింటర్ బాణాల ప్రశాంత్ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి మండల పెయింటర్స్ యూనియన్ నాయకులు రూ.10 వేల సాయం బుధవారం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, సెక్రెటరీ గాదెపాక సోమన్న, గాయాల రవి, ఎడవెల్లి అజయ్, మల్లేష్, ప్రవీన్, వంగాల అశోక్, పసులాది నరేష్, సాయి, మహేందర్ తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత

ఈరవెన్ను గ్రామంలో జువ్వజి సోమనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమనర్సయ్య ఆధ్వర్యంలో నాయకులు 50 కిలోల బియ్యం అందజేశారు.

లక్ష్మీనారాయణపురంలో..

లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గూడ రవీందర్ భార్య జయలక్ష్మి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి ముస్లింలు క్వింటా బియ్యం అందజేశారు. మహ్మద్ అబ్బాస్ అలి, చిన్న అబ్బాస్ అలి, మహ్మద్ పాష తదితరులు ఉన్నారు.

పరామర్శ



పాలకుర్తి: బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న నాయకులు

మైనార్టీ సంఘం అధ్యక్షుడు వహీద్ సతీమణి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో ఉంటోంది. కాగా, నాయకులు, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, కడుదుల కర్నాకర్ రెడ్డి, కమ్మగాని వెంకటేష్ ఆమెను పరామర్శించారు.

సీనియర్ జర్నలిస్టుకు..

సీనియర్ జర్నలిస్టు మార్గం లక్ష్మీనారాయణ తల్లి మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు కాకిరాల హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

చిన్నరామన్‌చర్లలో..

బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్ల గ్రామంలో రామగళ్ల ఎల్లమ్మ మృతి చెందింది. కాగా మాజీ సర్పంచ్ ఖలీల్‌భేగంఆజామ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. దాసరి కర్ణాకర్‌రెడ్డి, వంగ మల్లారెడ్డి, చంద్రయ్యగౌడ్, వెంకటేష్, సిద్దులు తదితరులు ఉన్నారు.

లింగంపల్లిలో..

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పురుమాని మల్లమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు ఏదునూరి రవీందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు సాయం అందజేశాడు. నరేందర్, శ్రీనివాస్, కొయ్యడ సత్తయ్య, తుత్తురు రాజు, గొడుగు రవి, కంకటి రాజన్న, కండ్లకోలు బాలరాజు, కారోబార్ నర్సింహులు, కొండ కనుకయ్య ఉన్నారు.

నిత్యావసరాల అందజేత

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మామిడాల బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులను రెయిన్‌బో యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అధ్యక్షుడు అంకం రాజు, జొన్నగోని రాజు, బోగం అనూప్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దేవరుప్పుల: భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, పెత్తందారి వ్యవస్థ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరోచిత పోరాట యోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి పురస్కరించుకొని నేడు నీర్మాలలో తలపెట్టిన సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. వెంకట్‌రెడ్డి, భిక్షపతి, యాదగిరి, మాలు, నారాయణ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

లింగాలఘణపురం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నిలకు బీజేపీ నాయకులు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊడుగుల రమేశ్ కోరారు. బుధవారం నెల్లుట్లలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు అంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేశ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఎక్కువ సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. సంపత్, పసుల అశోక్, సతీష్, దూసరి విజయ్, నాయకులు సందీప్, మధు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జఫర్‌గఢ్: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తహసీల్దార్, ప్రత్యేక అధికారి హరిప్రసాద్, ఏఎస్సై రాజమౌళి కోరారు. వనమహోత్సం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో తహసీల్దార్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మారపల్లి ప్రభాకర్, ఏఎన్ఎం, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.